## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక



భీంపూర్ : జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

భీంపూర్, నవంబర్9 : భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన 55 మంది కాంగ్రెస్ యువకార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న ఆధ్వర్యంలో గురువారం నేరడిగొండలో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, అనిల్ యువసేన ప్రతినిధులు షేక్ అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దండారీ ఉత్సవాలు



సొనాల : టీవీటీలో గుస్సాడీ నృత్యం చేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

సొనాల, నవంబర్ 9 : సొనాల మండలం టీవీటీ, పరుపులపల్లె, పార్డి, వజ్జర్, మహదుగూడ, కేశవ్‌గూడ గ్రామాల్లో దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం దండారీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ టీవీటీలో నిర్వహించిన దండారీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గుస్సాడీ టోపీ ధరించి వారితో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు పోడు భుముల పట్టాల పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు బీమాతో పాటు అనేక పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు, మరోసారి ఆదరించి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం జైతు, గ్రామ దేవరి భీంరావ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు అభిలాష్, హరీశ్, సుధీర్ రెడ్డి, సాయికృష్ణ, మహిపాల్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, జుగాదిరావ్, రాజన్న, నరేందర్, వినిత్, శంకర్, కన్నా, రాజు, అనిల్, జంగు, మారుతి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పాలి

ఇచ్చోడ, నవంబర్ 9 : అడెగామ గ్రామంలోని 200 మంది బీజేపీలో చేరారని ఆ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, బీజేపీలో చేరినట్లు నిజాలు నిరూపించాలని, లేని పక్షంలో అడెగామ ప్రజలకు క్షమాపణలు చెప్పి పార్టీకి రాజీనామా చేయాలని అడెగామ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుభాష్ రెడ్డి సవాల్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడిగామ గ్రామం నుంచి 200 మంది పార్టీలో చేరినట్లు నిరూపిస్తే సర్పంచ్ పదవీకి రాజీమా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. అది అబద్ధమని తాను నిరూపిస్తే మరి మీరు మీ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకోవాలన్నారు. ఓటు హక్కు లేని ఇద్దరు మాధపూర్ గ్రామానికి చెందిన చిన్న పిల్లలకు కండువా కప్పి 200 మంది అని రాయడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి బోథ్‌కు నిరంతర బస్సు పునః ప్రారంభించాలి

బోథ్, నవంబర్ 9 : హైదరాబాద్ నుంచి బోథ్ వరకు బస్సును తిరిగి పునః ప్రారంభించాలని వీడీసీ అధ్యక్షుడు గంగాధర్ గురువారం టీఎస్ ఆర్టీసీ కంట్రోల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగాయన మాట్లాడుతూ బజార్‌హత్నూర్, సోనాల, బోథ్, నేరడిగొండ మండలాల నుంచి విద్యార్థులు, వ్యాపారస్తులు, సామాన్య ప్రజలు వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్తారన్నారు. తిరిగి వచ్చేటప్పుడు బస్సు ఉండకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. హైదరాబాద్ నుంచి బోథ్ వరకు తిరిగి బస్సును నిరంతరంగా పునః ప్రారంభించాలని, ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో గోవర్ధన్, దాస్, పాల్గొన్నారు.



తాంసిలో మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ స్వప్నారత్నప్రకాశ్



సొనాల: దేవుల్ నాయక్ తండాలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

- నియోజకవర్గంలో జోరుగా గులాబీ ప్రచారం
- జాదవ్ అనిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

బోథ్, నవంబర్ 9 : రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాల అమలు సాధ్యపడిందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కనుగుట్ట, టీవీటీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుగుట్ట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరణంగా నిర్మించామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం శ్రీనన్న సమక్షంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భీమ గంగమల్లు 50 మంది కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, కదం ప్రశాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



బోథ్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి

### బోథ్‌లో జడ్పీటీసీ ఇంటింటి ప్రచారం

బోథ్, నవంబర్ 9 : బోథ్‌లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను గురువారం ఇంటింటికీ తిరుగుతూ జడ్పీటీసీ సంధ్యారాణి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్ల పెంపుతో పాటు ప్రతి మహిళకు రూ.3 వేల జీవన భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటేసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు రమణగౌడ్, రఫీ, సత్యనారాయణ, రాజు, వాహిద్ పాల్గొన్నారు.

### తాంసిలో..

తాంసి, నవంబర్ 9 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్, సర్పంచ్ స్వప్నారత్నప్రకాశ్, నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు విలాస్, కల్యాణ్, ముత్తన్న, ప్రసాద్, వెంకట్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, దాస్, ఆడెల్లు, రజినీకాంత్ రెడ్డి, లింగన్న, రాహుల్ రెడ్డి, రాము, అశోక్, కైలాస్, సాయి, రాజు, భగవాండ్లు పాల్గొన్నారు.



ఇచ్చోడలో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

### దేవుల్‌నాయక్‌తండాలో..

సొనాల, నవంబర్ 9 : సొనాల మండలంలోని దేవుల్‌నాయక్‌తండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ బాబు లాల్, జాదవ్ రాంకిషన్, కృష్ణ, రాథోడ్ దత్తు, చరణ్ సింగ్, రోహిదాస్, సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇచ్చోడలో..

ఇచ్చోడ, నవంబర్ 9 : మండల కేంద్రంలోని అశోక్‌నగర్, గాంధీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, నాయకులు రమేశ్, పాండు, దయాకర్, వెంకటేశ్, గణేశ్ పాల్గొన్నారు.

### చిన్నహత్నూర్‌లో..



బజార్‌హత్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్, నవంబర్ 9 : చిన్నహత్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరాచ సాయన్న, రమణ, ప్రశాంత్ మహారాజ్, తాండ్ర శ్రీనివాస్, నారడి మల్లేశ్, పాండురంగ్, శేఖర్, సురేశ్, జాంసింగ్, తరుణ్, యువకులు పాల్గొన్నారు.

భీంపూర్, నవంబర్9: భీంపూర్ , సెంటర్‌సాంగ్వి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ , వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు నరేందర్‌యాదవ్, జహూర్‌అహ్మద్, సంజీవ్‌రెడ్డి, సంతోష్, అనిల్, ముకుంద సంతోష్, షేక్ అఫ్రోజ్, ధరమ్‌సింగ్, సర్పంచ్‌లు లింబాజీ, కేమ రాజన్న, కేమ కళ్యాణి, బాదర్, హనుమద్దాసు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### తలమడుగు మండలంలో..

తాంసి(తలమడుగు), నవంబర్ 9: తలమడుగు మండలంలోని రుయ్యాడి, ఉండం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, సర్పంచ్ పోతారెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోక జీవన్ రెడ్డి, అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, జిల్లా నాయకులు చంద్రకాంత్, సర్పంచ్ అబ్దుల్లా, గోక భూమారెడ్డి, నిమ్మల సుదర్శన్ రెడ్డి, కాల్వ మల్లేశ్ యాదవ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నిట్యాడి గంగాధర్, గోక ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ రాజేశ్వర్, ఎంపీటీసీ ఎలుగు చంటి, మాజీ ఎంపీటీసీ బాదూర్ నర్సింహులు, జువ్వాక ఉత్తమ్, నిమ్మల గజానాన్, యువ నాయకులు అల్లూరి సతీశ్, బొజ్జ ప్రవీణ్, కుమ్మరి భూమన్న, ఆది రాజు, నక్క గంగన్న, కుమ్మరి శంకర్, జువ్వాక నర్సింహులు, జావిద్‌ఖాన్, నర్సింహులు, మల్లేశ్, మహేశ్, మురళి, రాజశేఖర్ పాల్గొన్నారు.



భీంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాంసి : తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో..